14–05–2020

అమరావతి

## ‘దిశ’ పై సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష

- **చట్టం ఆమోదం, ప్రత్యేక కోర్టుల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆదేశం**
- **ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ప్రాతిపదికన దిశ పోలీస్‌స్టేషన్, ఒన్‌స్టాప్ సెంటర్, డీ అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు ఆదేశాలు**
- **ప్రతి నెలా ‘దిశ’పై సమీక్ష**
- **6 దిశ పోలీస్‌స్టేషన్లకు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు**
- **ఆవిష్కరించిన సీఎం**
- **తర్వాత దిశ పోలీస్‌స్టేషన్ల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్**

అమరావతి:

- ‘దిశ’పై ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ సమీక్ష
- హోం మంత్రి సుచరిత, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్ హాజరు
- దిశ అధికారులు కృతికా శుక్లా, దీపికా పాటిల్ తదితరుల హాజరు

– దిశ యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలన్న దానిపైనా ప్రజలకు ఎస్ఎంఎస్ సహా వివిధ మార్గాల్లో సమాచారం పంపాలి: సీఎం

– అలాగే స్మార్ట్ ఫోన్లలో మాత్రమే కాకుండా మిగతా ఫోన్లలో కూడా ‘దిశ’ యాప్ సదుపాయాలు ఉండేలా చూడాలి: సీఎం

— దీని కోసం సంబంధిత కంపెనీలతో మాటాడాలన్న సీఎం

— దిశ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం పొందేలా చూడాలి:

— అలాగే ప్రత్యేక కోర్టులు వీలైనంత త్వరగా ఏర్పాటయ్యేలా చూడాలి:

— ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం వీలైనంత త్వరగా చేయాలి:

— వేగంగా కేసుల విచారణ జరిగేలా చూడాలి:

— దిశ అమలు కోసం ప్రత్యేక వాహనాలు కూడా వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సీఎం ఆదేశం

— ఫోరెన్సిక్ ల్యాబ్‌ల నిర్మాణం, మౌలిక సదుపాయాలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేసుకోవాలన్న సీఎం

— ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికీ ఒక డీ అడిక్షన్ సెంటర్ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం

— కొత్తగా ఏర్పాటు చేసే 16 టీచింగ్ ఆస్పత్రుల్లో డీ అడిక్షన్ సెంటర్ కూడా ఒక విభాగంగా కలుపుకుని నిర్మాణాలు చేపట్టాలన్న సీఎం

— దీని వల్ల శాశ్వత ప్రాతిపదికన డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటవుతుందన్న సీఎం

— అలాగే ప్రస్తుతం ఉన్న 11 టీచింగ్ ఆస్పత్రుల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా డీ అడిక్షన్ సెంటర్ల నిర్మాణం చేయాలన్న సీఎం

— ఒన్ స్టాప్ సెంటర్లకు సంబంధించి మౌలిక సదుపాయాలను కూడా ఇందులో భాగం చేయాలన్న సీఎం

— ఒన్ స్టాప్ సెంటర్లను కూడా ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికీ ఏర్పాటు చేసుకోవాలి.

– దిశ పోలీస్‌స్టేషన్లు కూడా ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి ఉండేలా చూసుకోవాలి: సీఎం

– దిశ మీద ప్రతి నెలా ఒక సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలన్న సీఎం

– 6 దిశ పోలీస్‌స్టేషన్లకు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు ఆవిష్కరించిన సీఎం:

**తర్వాత దిశ పోలీస్‌స్టేషన్ల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్:**

– సమీక్ష తర్వాత అత్యుత్తమ నాణ్యత, ప్రమాణాలతో కూడిన సేవలకు గాను 6 దిశ పోలీస్‌స్టేషన్లకు జీటో 9001:2015 సర్టిఫికెట్లను ఆవిష్కరించిన సీఎం

– సర్టిఫికెట్లు జారీని వివరించిన సౌత్ ఇండియా ఐఎస్‌ఓ జనరల్ మేనేజర్, డాక్టర్ ఎలియాజర్,

– విజయనగరం, రాజమండ్రి అర్బన్, విశాఖపట్నం సిటీ, నెల్లూరు, కర్నూలు, అనంతపూర్ పోలీస్‌స్టేషన్లకు జీటో 9001:2015 సర్టిఫికెట్లు

– త్వరలో విజయవాడ సిటీ దిశ పోలీస్‌స్టేషన్‌కు రానున్న సర్టిఫికెట్

– ఈ సందర్భంగా 18 దిశ పోలీస్టేషన్ల సిబ్బందితో సీఎం వీడియో కాన్ఫరెన్స్. పాల్గొన్న జిల్లా ఎస్పీలు, ఇతర అధికారులు

- 167 కేసులు వారం రోజుల్లో డిస్పోజ్ చేశామని అధికారులు చెప్తున్నారు:
- చాలా సంతృప్తికరంగా ఉంది:
- మీరు చాలా ఎఫెర్ట్ పెట్టారు. దీని వల్ల ఎలా మార్పులు వస్తున్నాయో చూపిస్తున్నారు:
- దిశ పోలీస్ స్టేషన్‌కు నేతృత్వం వహిస్తున్న డీఎస్పీ, మరియు ఎస్సైలు, కానిస్టేబుళ్లు.. చాలా ఎఫెర్ట్ పెడుతున్నారు:

- మనం వేయాల్సిన అడుగులు చాలా ఉన్నాయి:
- దిశ యాక్ట్, స్పెషల్ కోర్టుల కోసం మనం ప్రయత్నాలు చేస్తున్నాం:
- ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను రేపటి లోగా నియమించమని చెప్పాం:
- అలాగే ఫోరెన్సిక్ సిబ్బంది నియామకం, నిర్మాణం కోసం నిధులు కూడా విడుదల చేశాం:
- ప్రతి దిశ పోలీస్‌స్టేషన్లలో కనీసం 50 శాతం మహిళలు ఉండేలా చూస్తారు:
- నెలకోసారి దిశ మీద సమీక్ష చేయాలని నిర్ణయించుకున్నాం:
- మన పోలీసులను గర్వంగా నిలబెట్టేది.. దిశ రూపంలో మనం చేస్తున్న ప్రయత్నాలే :
- మహిళలకు భద్రత కల్పించడానికి దిశ ద్వారా మనం ముందడుగు వేశాం:
- మనకు హోం మంత్రిగా మహిళ ఉన్నారు. సీఎస్ నీలం సాహ్ని కూడా మహిళే. అలాగే దిశ విభాగానికి ఉన్న ఇద్దరు అధికారులు కృతిక, దీపిక కూడా మహిళలే:

**'దిశ' ప్రవేశపెట్టిన జనవరి నుంచి చురుగ్గా కార్యకలాపాలు**

- 7 రోజుల్లోగా ఛార్జిషీటు నమోదు, త్వరితంగా శిక్షల ఖరారులో ముందడుగు
- మహిళలపై నేరాలు 134, చిన్నారులపై నేరాలు 33
- 167 కేసుల్లో 7 రోజుల్లోగా ఛార్జిషీటు దాఖలు
- 3 నెలల వ్యవధిలో 20 కేసుల్లో శిక్షలు
- ఇందులో 2 మరణశిక్షలు, 5 జీవిత ఖైదులు
- 20 ఏళ్ల శిక్ష 1, ఏడేళ్ల శిక్ష  5, 3 ఏళ్ల శిక్ష పడ్డ కేసులు 3, మూడునెలల శిక్ష 3, జువనైల్‌హోంకు ఒకరిని పంపారు.

- ప్రత్యేక కోర్టులు లేకున్నా.. సరైన ఆధారాల సేకరణ, వేగవంతమైన విచారణల కారణంగా ఈ శిక్షలు పడేలా చేయగలిగామన్న అధికారులు
- దిశ యాప్‌ను 2.8 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారన్న అధికారులు
- 19,918 ఎస్ఓఎస్ రిక్వెస్ట్ లు రిసీవ్డ్
- ఫిబ్రవరి 9 నుంచి 292 ఘటనల్లో చర్యలు
- 68 ఎఫ్ఐఆర్‌లు నమోదు
- భర్త ద్వారా వేధింపులు 93
- మహిళలపై వేధింపులు 42
- గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వేధింపులు 42
- బంధువుల ద్వారా వేధింపులు 29
- ఇతరుల ద్వారా వేధింపులు 21
- పబ్లిక్ న్యూసెన్స్ 17
- ఫేక్ కాల్స్ 15
- చిన్నారులపై వేధింపులు 8
- మహిళల అదృశ్యం 7
- సివిల్ వివాదాలు 7
- బాలికల అదృశ్యం 5
- మిగిలినవి ఇతర కేసులు

– 100,112,191, మరియు దిశ ఎస్ఓఎస్ కాల్స్ ద్వారా సహాయం కోసం ఏ మహిళ చేసినా వెంటనే చర్యలు

– మహిళలు, చిన్నారుల పట్ల స్నేహ పూర్వక వాతావరణం

– ప్రత్యేక పీపీపీలతో సమన్వయం చేసుకుని నిర్ణీత సమయంలోగా శిక్షలు వేయించేలా చర్యలు

– గృహ హింస, మద్యపానం వల్ల చోటుచేసుకున్న హింసలపై ప్రత్యేక దృష్టి. విస్తృతంగా కౌన్సెలింగ్.

– ఈ కార్యక్రమాల్లో మహిళా సంరక్షణ పోలీసులు, వాలంటీర్ల భాగస్వామ్యం.